# శ్రీ లక్ష్మీ నృసింహ స్తోత్రం

**1.నరసింహ రమేశ కృపా జలధే!**

**సురవైరి హిరణ్య విదారణత:**

**నరలోక హితార్ధ రతస్సతతం**

**విజయీభవ యాదగిరీశ విభో!**

తాత్: ఓ యాదగిరి లక్ష్మీనృసింహస్వామీ! ఓ రమేశ ఓ కృపాజలధీ! నీవు దేవతలకు శత్రువైన హిరణ్యకశిపుని సంహరించి లోకకల్యాణముచేసినావు. ఓ యాదగిరీశా నీకు విజయము కల్గుగాక!

**2.కరుణారసపూర విధేయతయా ఉ**

**సురబాలక బాధ నివారణత:**

**సమమేవ విదారితవానసురం**

**విజయీభవ యాదగిరీశ విభో!**

తాత్: ఓ యాదగిరినాథా! నీవు కరుణా విధేయుడవు అందుకొరకే ప్రహ్లాదుని యందలి దయతో లోకకంటకుడైన హిరణ్యకశిపుని సంహరించినావు. ఓ యాదగిరినాథా నీకు విజయమగుగాక!

**3.నరకేసరి రూప నిరూపణత:**

**సురశేఖర రూప నిరూపకతాం**

**గమయన్ శమయన్ నరలోక రుజం**

**విజయీభవ యాదగిరీశవిభో!**

తాత్: ఓ లక్ష్మీనరసింహా! నీవు సగము మానవాకారము, సగము సింహాకారమును ధరించితివి. అట్టి కార్యము ఇతరులెవ్వరికి సాధ్యముకాదు దీనితో నీవు సురనాయకుడవగుట లోకమునకు విశదమగుచున్నది నీవు ఇట్టి విచిత్ర రూపమును ధరించి మానవుల యొక్క బాధలను నివారించుచున్నావు. ఓ యాదగిరీశ! నీకు విజయము కల్గుగాక!

**4.జనతాభి మతార్పణ శీలపతే**

**భవభీత సముద్ధరణైకమతే**

**సురనాయక నాయక లోకపతే**

**విజయీభవ యాదగిరీశ విభో!**

తాత్: ఓ యాదగిరీశా! నీవు నీ భక్తులైనవారి కోర్కెల నెరవేర్చుటయే స్వభావముగల వాడవు ఈ సంసారము వల్ల భయపడినవారి భయములను పారద్రోలి వారిని ఉద్ధరించువాడివి. ఓ యాదగిరీశా నీకు విజయము కల్గుగాక!

**5.నరలోక భయానక రూపమిదం**

**ప్రధితం రచయన్ నరలోకభియాం**

**సకలస్యతు శాంతి కరోభిమత:**

**విజయీభవ యాదగిరీశ విభో!**

తాత్: ఓ యాదగిరీశా! నీ నృసింహ స్వరూపమును చూడగనే ప్రపంచములో ప్రతివారును భయపడుదురు కాని అట్టి నీ రూపమే వారి సమస్త భయములను నివారించుచున్నది. ఇది ఎంత చిత్రము! స్వామీ నీకు విజయమగుగాక!

**6. అవతారగణేశ్వతి చిత్రపదం**

**నరకేసరి మిశ్రిత రూపమిదం**

**ప్రకటీ కురుతే ఉ ఘటితే ఘటనాం**

**తవ దివ్య విధాం నరసింహ విభో!**

తాత్: ఓ ప్రభూ నీవు అనేక అవతారములనెత్తినావు వాటిలో కొన్ని కేవలము మృగాదిరూపములు కొన్ని నర రూపములు కాని ఈ నరసింహావతారము మాత్రమే అది ఇదీ కాకుండా విచిత్రముగ నున్నది ఇట్టి విచిత్ర రూపము నీ యొక్క అఘటిత ఘటనా సామర్ధ్యమును, అధ్భుతశక్తిని ప్రకటింపజేయుచున్నది

**7.కరుణా కలయాఖిల లోకమిదం**

**సకలార్త సమృద్ధి రమాభరణం**

**కలయన్ జనికారణ కారణభో**

**విజయీభవ యాదగిరీశవిభో!**

తాత్: ఓ దేవా! నీ ప్రపంచమునంత సృజించునట్టి బ్రహ్మనుకూడ సృజించిన వాడవు. నీవు ఈ లోకముపై దయావేశమునైనా జూపితివా ఈ లోకమంతయు సకలైశ్వర్యములతో కళకళలాడును. ఓ దయామయా! యాదగిరినాథా! నీకు విజయమగుగాక!

**8.పితా శ్రీనృసింహ: - విభుశ్శ్రీనృసింహ:**

**గతిశ్శ్రీనృసింహ: - ధనంశ్రీనృసింహ:**

**భజే శ్రీనృసింహం భజే శ్రీనృసింహం**

**నృసింహం భజే యాద్రశైలేశమీశ మ్||**

తాత్: శ్రీలక్ష్మీనృసింహస్వామి అందరికీ తండ్రియైనవాడు. ప్రపంచమున కంతకును ప్రభువైనవాడు, అతనే మనకు గతియైనవాడు. కావున శ్రీలక్ష్మీనృసింహ స్వామినే ఎల్లప్పుడును భజించుచున్నాను.

9.నమే జ్ఞాన మాత్యంతికో భక్తిభావ:
నమే సాధుచర్యా త్వమేవాసి సర్వం
ఇతీవాపి విశ్వాస ఏష: త్వదీయ:
త్వదీయోऽప్యహం సర్వమేవం త్వదీయమ్||

తాత్: ఓ ప్రభూ! నేను  అజ్ఞానిని. నా మంచి చెడ్డలు ఏవో నాకే తెలియవు.నీ యందు భక్తిగలవాడను, కాని అదిగూడ సంపూర్ణమైనదికాదు. నా నడవడి కూడ మంచిదికాదు. అందువల్ల ఓ స్వామీ! అంతా నీవేయని నమ్ముకున్నాను. ఇట్టి విశ్వాసముగూడ నీ అనుగ్రహము వలన గలిగినదే. నేను నీ వాడను. ఈ ప్రపంచమంతయు నీదే!

10.త్వదీయే సమస్తే మదీయత్వ భావాత్
చిరాత్సంభృతాత్ మోహితోనాధ సత్యం
ఇదానీం తు లక్ష్మీశ సేవావిశేషాత్
నిరస్తం హి మే మోహజాతం సమస్తమ్||

తాత్: ఓ దేవా! ఈ ప్రపంచములోని ప్రతివస్తువు నీదే. కాని అజ్ఞానముచే నాదనుకొని భ్రాంతితో ఇన్ని రోజులు గడిపినాను. ఇప్పుడు నిన్ను సేవించినందున అట్టి మోహము నశించినది

11.అజానతా మయా నాధ! జన్మకోటిశతైరపి
కృతాని సర్వపాపాని క్షంతవ్యాని దయామయ!||

తాత్: ఓ దయామయా! నేను అనేకవేల జన్మలనుండి పాపములు వేలకువేలు చేయుచు వచ్చుచున్నాను. అందులకే నీ సాన్నిధ్యము నాకు ఇంతవరకు దొరకలేదు. జన్మజన్మాంతరముల నుండి చేసిన నా పాపములను దయతో మన్నించి క్షమించమని వేడుకొనుచున్నాను.

శ్రీ లక్ష్మీనృసింహ స్తోత్రం సమాప్తం